## న్యూస్‌రీల్

### కనుల పండువగా సుదర్శన హోమం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

చెన్నూర్: పట్టణంలోని జగన్నాథాలయంలో ధనుర్మాస వేడుకలను పురస్కరించుకొని లోక కల్యాణార్థం ఆలయ వంశపారంపర్య అర్చకులు దామెర మోహనాచార్యుల ఆధ్వర్యంలో నృసింహ సుదర్శన హోమం గురువారం కనుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అర్చకులు అనిల్ చార్యులు, అరుణ్ అచార్యులు, అజయ్ అచార్యులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

### 'పేదల అభ్యున్నతికే సంక్షేమ పథకాల అమలు'



చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

నస్పూర్: పేదల అభ్యున్నతికే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే దివాకర్‌రావు తెలిపారు. సీసీసీలోని సింగరేణి ఆఫీసర్స్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన 64మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, తహసీల్దార్ జ్యోతి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**వార్డుల్లో పర్యటన**

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని 9వ వార్డు గ్రీన్‌సిటీలో గురువారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పర్యటించి, వార్డు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజయ్య, వార్డు కౌన్సిలర్ సునిత, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### 'కంటి వెలుగు'కు ఏర్పాట్లు చేయాలి



నస్పూర్: సూచనలిస్తున్న డాక్టర్ వంశీకృష్ణ

నస్పూర్/మందమర్రిరూరల్/మంచిర్యాలరూరల్(హాజీపూర్): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. నస్పూర్‌లోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ప్రభాకర్, ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ వంశీకృష్ణ, కమిషనర్ రమేశ్ విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వార్డు ఆఫీసర్లు, ఆర్‌పీలు, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లతో సమీక్షా సమావేశంలో తెలిపారు. మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, వైద్యాధికారి శివప్రతాప్ పోస్టర్లను ఆవిష్కరించారు. హాజీపూర్ ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ స్వర్ణలత సూచించారు.

### రేషన్‌బియ్యం స్వాధీనం

తాండూర్: మండలంలోని తంగళ్లపల్లిలో అక్రమంగా రవాణా చేసేందుకు సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యాన్ని గురువారం రెవెన్యూ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలోని గోవిందుల శ్రీనివాస్ ఇంట్లో సోదా చేయగా 6 క్వింటాళ్ల రేషన్ బియ్యం గుర్తించారు. ఈమేరకు పంచనామా చేసి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎండీ ఎజాజొద్దీన్ కేసు నమోదు చేశారు.

### మధ్యాహ్న భోజనం తనిఖీ



కన్నెపల్లి కేజీబీవీలో భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్, జెడ్పీటీసీ

బెల్లంపల్లి/భీమిని/నెన్నెల: బెల్లంపల్లి మున్సిపాలిటీ, గ్రామీణప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఆర్డీవో శ్యామలదేవి ఆదేశాలతో తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం భోజనం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రూమ్‌లను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని చెప్పారు. బెల్లంపల్లిలో డిప్యూటీ తహసీల్దార్ మాణిక్‌రావు తనిఖీ చేయగా, కన్నెపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీను తహసీల్దార్ రాంచందర్, జెడ్పీటీసీ సత్యనారాయణ తనిఖీ చేశారు. నెన్నెల హైస్కూల్‌ను తహసీల్దార్ భూమేశ్వర్ సందర్శించి విద్యార్థులకు భోజనం విషయంలో ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ముగ్గుల సంబురం..!



జన్నారం: హరిదాసు కీర్తనలు చేస్తున్న విద్యార్థి



బెల్లంపల్లి: హరిదాసు వేషధారణలో చిన్నారులు



జన్నారం: ముగ్గుల పోటీల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు



మంచిర్యాలఅర్బన్: ఆర్‌బీహెచ్‌వీ పాఠశాలలో



నస్పూర్: వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



నస్పూర్: రేయిన్ బో ప్లే స్కూల్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



మంచిర్యాలఅర్బన్: నారాయణ పాఠశాలలో..



లక్సెట్టిపేట: శిశుమందిర్ పాఠశాలలో...



భీమిని: వీగాం పాఠశాలలో...



మంచిర్యాలటౌన్: విజేతలకు బహుమతులు



నస్పూర్: చిన్నారులతో దివాకర్‌రావు



మంచిర్యాలఅర్బన్: అభ్యాస పాఠశాలలో..



కాసిపేట: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



మంచిర్యాలఅర్బన్: రైజింగ్‌సన్ పాఠశాలలో..



మంచిర్యాలఅర్బన్: పాఠశాలలో హరిదాస్‌లు



దండేపల్లి: ముగ్గుల పోటీల్లో విద్యార్థులు

- పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు
- హరిదాసు వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు, విద్యార్థులు
- పాల్గొన్న ఉపాధ్యాయులు

మంచిర్యాలటౌన్/మంచిర్యాలఅర్బన్/జన్నారం/లక్సెట్టిపేట/నస్పూర్/దండేపల్లి/కాసిపేట/భీమిని/బెల్లంపల్లి: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాలల్లో గురువారం ముందస్తుగా సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. బోసినవ్వుల చిన్నారులకు బొమ్మల కొలువు పెట్టి బోగిపండ్లు పోసి ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. చిన్నారుల తల్లులకు ముగ్గులపోటీలు నిర్వహించారు. ఇళ్లు, వాకిళ్లు, ఎడ్లు, బండ్లు, మేకలు, కోళ్లు ఇలా ఒక్కటేంటి పల్లె వాతవరణాన్ని కళ్లకట్టినట్లు చూపించారు. భోగిమంటలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు నృత్యాలు చేశారు. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేశారు. హరిదాస్ వేషధారణలు అలరించాయి. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలతో పాటు పాల్గొన్నవారికీ బహుమతులు అందజేశారు. నస్పూర్ మండలం తాళ్లపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని మదర్స్‌ప్రైడ్ పాఠశాలలో ఎమ్మెల్యే దివాకర్ రావు పాల్గొని విద్యార్థులు వేసిన ముగ్గులను తిలకించారు. మంచిర్యాల వాసవి క్లబ్, వాసవి వనితా క్లబ్, కపుల్స్ క్లబ్, యూత్ క్లబ్‌ల ఆధ్వర్యంలో వైశ్య భవన్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అభ్యాస, రైసింగ్‌సన్, ఆర్‌బీహెచ్‌వీ, నారాయణ, మంచిర్యాల బాలికల ఉన్నత పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. జన్నారం మండలం కలమడుగు వివేకానంద పాఠశాలలో, లక్సెట్టిపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో, దండేపల్లి మండలం రెబ్బనపల్లి ప్రాథమిక పాఠశాలలో, బెల్లంపల్లిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో, కాసిపేటలోని ముత్యంపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో, భీమిని మండలంలోని పలు పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పాఠశాల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు, స్కూల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తాండూర్: నివాళులర్పిస్తున్న నాయకులు



మంచిర్యాలటౌన్: బీజేపీ యువమోర్చ ఆధ్వర్యంలో 2కె రన్



మంచిర్యాలరూరల్(హాజీపూర్): దొనబండలో...

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



కోటపల్లి: నివాళులర్పిస్తున్న విద్యార్థులు



భీమారం: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



జైపూర్: వివేకానంద పాఠశాలలో...

భీమారం/మంచిర్యాలటౌన్/కోటపల్లి/జన్నారం/లక్సెట్టిపేట/జైపూర్/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/బెల్లంపల్లి/తాండూర్: స్వామి వివేకానంద జయంతిని గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ నేటి యువత వివేకానందుడి జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని, ఆయన ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వామి వివేకానంద సమాజానికి చేసిన సేవలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. పలుచోట్ల విద్యార్థులు వివేకానంద వేషధారణలో హాజరయ్యారు. జన్నారంలో స్లేట్ హైస్కూల్ ఆధ్వర్యంలో యువకులు, ఉపాధ్యాయులు బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి, మండల కేంద్రాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మంచిర్యాలటౌన్: నివాళులర్పిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి



జన్నారం: బైక్ ర్యాలీ తీస్తున్న యువకులు

## వనితా వాక్కు క్యాలెండర్ ఆవిష్కరణ



మంచిర్యాలటౌన్: వనితా వాక్కు ఫౌండేషన్ 2023క్యాలెండర్‌ను గురువారం జిల్లా కేంద్రంలోని పలువురు అధికారులు ఆవిష్కరించారు. జిల్లా జడ్జి బి.సత్తయ్య, జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, ఆర్డీవోలు వేణు, శ్యామలాదేవి, కలెక్టరేట్ ఏవో సురేశ్, డీఈవో ఎస్.వెంకటేశ్వర్లు, పట్టణ సీఐ నారాయణనాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు రంగు వేణుకుమార్, సభ్యులు సునిత, భవాని, రాధిక, శైలజ, ప్రదీప రెడ్డి, తేజస్విని, రూప, అనిత, శారద, సుజాత, తేజ, రజని, కవిత పాల్గొన్నారు.

### ఎంవీటీసీలో రక్తదాన శిబిరం

మందమర్రిరూరల్: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఏరియాలోని ఎంవీటీసీలో గురువారం టీం పంచముఖి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా జీఎం చింతల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సుమారు 70మంది యువకులు రక్తదానం చేశారు.

**నర్సాపూర్‌లో జీఎం పర్యటన :**

తాండూర్: మండలంలోని నర్సాపూర్ పునరావాస గ్రామంలో గురువారం బెల్లంపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జీ.దేవేందర్ పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏజీఎం తిరుమల్ రావు, డీజీఎం (సివిల్) సతీష్‌బాబు, బీపీఏ ఓసీ–2 మేనేజర్ మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సన్మానం**

మందమర్రిరూరల్: పలు ఉత్తమ సేవా కార్యక్రమాలు నిర్వహించిన మందమర్రికి చెందిన 'మేము సైతం' స్వచ్ఛంద సంస్థకు గుర్తింపు లభించింది. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బూబత్తుల శ్రీనివాస్‌ను అధికారులు సన్మానించి జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో శ్రీకాంత్, జెడ్పీసీఈవో నరేందర్, మత్స్యశాఖ జిల్లా అధికారి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

### బొగ్గుబాయి వార్తలు

**షేల్ పికింగ్ కార్మికులకు ఉపాధి కల్పించాలి**

శ్రీరాంపూర్: ఆర్కే 5సీహెచ్‌పీలో ఇటీవల తీసేసిన షేల్ పికింగ్ కార్మికులకు కంపెనీ ఉపాధి కల్పించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి యాదగిరి, నాయకులు అప్పారావు, సోమయ్య, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్‌ను సందర్శించిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

దండేపల్లి: మండలంలోని లింగాపూర్ మోడల్ స్కూల్లో నీటి ఇక్కట్లపై 'ఈ దాహం తీరనిది' అని సాక్షిలో గురువారం ప్రచురితం అయిన కథనానికి అధికారులు స్పందించారు. గ్రిడ్ ఏఈఈ అరుణ్ గురువారం పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఆవరణలో గల భగీరథ వాటర్ ట్యాంకును పరిశీలించారు. రెండు, మూడు రోజుల్లో పాఠశాలకు నీటి సరఫరా అందించి, నీటి ఇక్కట్లు తీరుస్తామన్నారు.



వాటర్ ట్యాంక్ వద్ద గ్రిడ్ అధికారులు

**'అసైన్డ్ భూములు కొనుగోలు చేస్తే చర్యలు'**

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 155నుంచి 159వరకు గల ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో క్రయ, విక్రయాలు చేపడితే చట్టపరమైన ఇబ్బందులు తప్పవని తహసీల్దార్ రాజలింగు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమించడం కానీ, నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను కొనుగోలు చేసిన కొనుగోలుదారుడు, అమ్మకం దారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆ భూములు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

**అలిశెట్టి ప్రభాకర్‌కు నివాళి**

బెల్లంపల్లి: స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్‌ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఓఈ) లాంగ్వేజ్ క్లబ్ ఆధ్వర్యంలో దివంగత రచయిత, కవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతిని నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, ఉపాధ్యాయులు ప్రభాకర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

**సోమనపల్లి వాసికి డాక్టరేట్**

చెన్నూర్‌రూరల్: మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన తోకల సంపత్‌కు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అర్థశాస్త్రంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. 'భారతదేశంలో కమోడిటీ, మార్కెట్లలో వ్యవసాయ వస్తువుల సామర్థ్యాన్ని, నష్ట భయాలను ధరల్లో అస్థిరత అధ్యయనం' అనే అంశం మీద పరిశోధన చేశాడు.

### సంక్షిప్త వార్తలు

**దరఖాస్తులకు ఆహ్వానం**

మందమర్రిరూరల్: సింగరేణి సేవామితి ఆధ్వర్యంలో పోలీస్, కానిస్టేబుల్ ఉద్యోగం రాత పరీక్షకు ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి అర్హులైన శిక్షకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మందమర్రి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14లోగా ఏరియా జీఎం ఆఫీస్‌లోని పర్సనల్ విభాగంలో సంప్రదించాలని సూచించారు.

కాసిపేట: మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 2023–24విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ అందె నాగమల్లయ్య తెలిపారు.

**కబడ్డీ క్రీడా పోటీలు**

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో వెర్రబెల్లి ఫౌండేషన్ అధ్యక్షుడు రఘునాథరావు ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని పురస్కరించుకుని గురువారం కబడ్డీ క్రీడాపోటీలు ప్రారంభించారు.

**రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ**

మంచిర్యాలఅర్బన్: రోడ్డు భద్రతపై గ్రీన్‌వుడ్ హైస్కూల్ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాలలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రమాదాలపై అప్రమత్తత చేసే గొప్ప సందేశాత్మక నృత్యం, మైమ్ ప్రదర్శన ఆలోచింపజేసింది. ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేష్ మాట్లాడుతూ అప్రమత్తతోనే ప్రమాదాల నివారణ సాధ్యమన్నారు.

**కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు**

వేమనపల్లి: ప్రాణహిత సరిహద్దు తీరం వెంట కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని నీల్వాయి ఎస్సై గోపతి నరేష్ ప్రకటనలో తెలిపారు.

నస్పూర్: సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు ఎలాంటి కోడి పందాలు నిర్వహించొద్దని శ్రీరాంపూర్ ఎస్సై మానస గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలు ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**14న శ్రీ గోధాదేవి కల్యాణం**

భీమారం: మండల కేంద్రంలోని శ్రీ కోదండరామాలయంలో ఈ నెల 14న శ్రీ గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చేకూర్తి సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

**వినతిపత్రం అందజేత**

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీలోని 13వ వార్డు హమాలివాడ సప్తగిరి కాలనీ రోడ్డు నంబర్ 4లోని ఖాళీ ప్లాట్లో మురుగు నీరు వచ్చి చేరుతుందని డ్రెయినేజీ నిర్మించి, మురుగు నీరు వెళ్లేలా చూడాలని కాలనీవాసులు మున్సిపల్ మేనేజర్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.